
# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక


బుధవారం,
జనవరి 21, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-









బలవంతపు ట్రాఫిక్ చలానాలకు

# హైకోర్టు బ్రేక్

- పెండింగ్ చలాన్ల వసూలులో ఒత్తిడి చేయరాదని ఆదేశం
- తాళాలు లాక్కోవడం, వాహనం ఆపడం చట్టవిరుద్ధం
- వాహనదారు చెల్లిస్తేనే చలానా వసూలు
- చెల్లించనివారికి చట్టప్రకారం నోటీసులు

తెలంగాణలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్‌ల వసూలు వ్యవహారంపై హైకోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. వాహనదారుల నుంచి బలవంతంగా చలాన్‌లు వసూలు చేయరాదని, చట్ట పరిధిని దాటి ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు పెండింగ్ చలాన్‌ల పేరుతో వాహనదారులను వేధిస్తున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, పౌరుల హక్కులను కాపాడే దిశగా ఈ స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. పెండింగ్ చలాన్‌ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఆపడం, తాళాలు లాక్కోవడం, వాహనాలను సీజ్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై న్యాయవాది

(మిగతా 2వ పేజీలో)



గ్యారంటీల ముసుగులో

## ప్రజాధనం దోపిడీ

- రేవంత్ రెడ్డి పాలనపై హరీశ్‌రావు ఫైర్
- కక్షసాధింపే ఏకైక అజెండా
- బావమరిది కుంభకోణం బయటపెట్టినందుకే సిట్‌ను ఆయుధంగా మార్చారు
- బొగ్గు స్కామ్‌పై పారిపోయే ధోరణి
- భట్టి, కోమటిరెడ్డి లూటీ నుంచి దృష్టి మళ్లించేందుకే నాటకం

2లో



పార్టీ వ్యవహారాల్లో...

## నబీన్ నా బాస్


- నా పనితీరుపై నిర్ణేత: మోదీ
- బీజేపీ పగ్గాలు చేపట్టిన నబీన్
- వేడుకగా జరిగిన కార్యక్రమం
- హాజరైన బీజేపీ ముఖ్య నేతలు

ప్రభాకర్‌రావు, శ్రవణ్‌లతో

# సంబంధం ఏంటి?

## మాజీ మంత్రి హరీశ్‌రావును ప్రశ్నించిన సిట్

ఫోన్ ట్యాపింగ్ కేసులో వివిధ కోణాల్లో ఏడున్నర గంటలపాటు విచారణ



హైదరాబాద్: అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మంగళవారం బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావును ప్రశ్నించింది. కొన్ని కీలకాంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టి ప్రశ్నలు అడిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఆరో నిందితుడిగా ఉన్న ఓ మీడియా చానెల్ అధినేత శ్రవణ్‌రావులతో జరిగిన సంప్రదింపులు, సమాచార మార్పిడి ప్రధాన అంశాలుగా అధికారులు ప్రశ్నలు సంధించారు. ఇదే కేసులో రెండో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు వాంగ్మూలం ఆధారంగానూ కొంత వివరణ కోరారు. ప్రభాకర్‌రావుతో శ్రవణ్ సన్నిహితంగా మెలిగారు. 2023లో జరిగిన ఆయన ఫ్యామిలీ ఫంక్షన్‌కూ శ్రవణ్ హాజరయ్యారు. అక్కడే ప్రభాకర్‌రావు ద్వారా శ్రవణ్‌రావుకు ప్రణీత్‌రావు పరిచయం అయ్యాడు. ఆ తర్వాత పలుమార్లు ఎస్ఐబీ కార్యాలయానికి వెళ్లిన శ్రవణ్‌రావు అక్కడే ప్రణీత్‌రావును కలిశారు. శ్రవణ్ తనకు ఉన్న పరిచయాలను వినియోగించి రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన వ్యక్తుల సమాచారం సేకరించేవారని, వీరిలో నాటి ప్రతిపక్షానికి మద్దతుగా ఉన్న వారిని గుర్తించి, ఆ వివరాలను ప్రణీత్‌కు అందించారన్నది సిట్



దావోస్‌లో తెలంగాణ

# రైజింగ్ దౌత్యం

## దేశంలోనే తొలి నెట్ జీరో గ్రీన్ ఫీల్డ్ నగరంగా ఫ్యూచర్ సిటీ

- ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు
- ఇప్పటికే మరుబెని, సెమ్ కార్ప్‌ల భాగస్వామ్యం
- యూఏఈ మంత్రికి వివరించిన సీఎం.. కలిసి పనిచేస్తామన్న అల్‌మార్రీ
- పలు సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి భేటీ
- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీపై సౌదీ సంస్థ 'ఎక్స్‌పర్టైజ్' ఆసక్తి
- ఏఐ రంగంలో తెలంగాణతో రాయల్ ఫిలిప్స్ భాగస్వామ్యం
- వివిధ రంగాల్లో కలిసి పనిచేసేందుకు గూగుల్ సంసిద్ధత

హైదరాబాద్: దేశంలోనే తొలి కాలుష్య రహిత, పర్యావరణ హిత (నెట్ జీరో గ్రీన్‌ఫీల్డ్) స్మార్ట్ సిటీగా తెలంగాణలో రూపుదిద్దుకోనున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' అభివృద్ధి ప్రాజెక్టు ప్రత్యేకతలను దావోస్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. 30 వేల ఎకరాల్లో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మరుబెని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వామ్యం కావడం గురించి తెలియజేయడంతో పాటు, రిలయన్స్ గ్రూప్ (వంతారా) ఏర్పాటు చేస్తున్న జంతు ప్రదర్శనశాల ప్రత్యేకతలను

(మిగతా 2వ పేజీలో)

## ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి: పవన్ కల్యాణ్



- ఉగాది నుంచి 50% గ్రీన్ కవర్ ప్రాజెక్టు అమలుకు పవన్ ఆదేశం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యం
- ప్రాజెక్టులో అన్ని ప్రభుత్వ శాఖలు భాగస్వాములు కావాలని స్పష్టం
- కాలుష్యాన్ని నియంత్రించే, స్వజాతి మొక్కలకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశం

2లో

## చాగోస్‌లా కావొద్దనే...

- గ్రీన్‌లాండ్ స్వాధీన యత్నాలపై ట్రంప్
- బ్రిటన్ తీరుపై అధ్యక్షుని విమర్శలు





## నైనీ కోల్ టెండర్లపై సీబీఐ విచారణ డిమాండ్

- నైనీ కోల్ టెండర్ల రద్దుతో బయటపడిన అవినీతి ఆరోపణలు
- అంతర్గత విభేదాలు బట్టబయలు
- సీఎంమంత్రుల మధ్య చీలికలపై రామచందర్ రావు విమర్శలు
- బంధువులు, సన్నిహితులకు లాభం చేకూర్చే కుట్ర ఆరోపణ
- రాష్ట్ర విచారణ సరిపోదు
- స్వతంత్రంగా సీబీఐతో లోతైన దర్యాప్తు అవసరం

## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా

- జ్యూరిచ్ లో తెలుగు డయాస్పొరా సమావేశం
- సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు

అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు



2లో

# మార్నింగ్ వాక్ లొ గ్రామ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న సంస్థాన్ పంచాయతీ పాలకవర్గం!

**ప్రజలు తమ సమస్యలను నేరుగా పాలకవర్గానికి చెప్పడం ద్వారా త్వరగా పరిష్కారం కల్పించడం.!**

**ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల వివరాలు ప్రజలకు వివరిస్తూ.! మార్నింగ్ వాక్**








యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం మార్నింగ్ వాక్ చేపట్టారు. గ్రామంలోని కాలనీలు తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్లు వంటి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చేపట్టిన కార్యక్రమం ప్రజలకు చేరువ కావడం వారి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించడం గ్రామంలోని అభివృద్ధి పనులను పర్యవేక్షించడం లక్ష్యంగా పెట్టుకున్న మార్నింగ్ వాక్ కార్యక్రమం, గ్రామంలోని తాగునీటి కొరత, సిసి రోడ్ల నిర్మాణం, పారిశుధ్య లోపాలు వంటి విషయాలను తెలుసుకున్నారు. ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, మారగోని శంకర్ గౌడ్, పున్నం యాదగిరి, పెద్దగోని కృష్ణ గౌడ్, గొల్లూరి బిక్షం, బద్దుల మురళి తదితరులు మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు

# బలవంతపు ట్రాఫిక్ చలానాలకు హైకోర్టు బ్రేక్



విజయ్ గోపాల్ వాదనలు వినిపిస్తూ, చట్టబద్ధమైన ప్రక్రియను పక్కనపెట్టి ట్రాఫిక్ పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వాహనదారులు చలాన్ చెల్లించడానికి సిద్ధంగా లేకపోయినా, రోడ్డు మీదే ఒత్తిడి తెచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించిన హైకోర్టు, ట్రాఫిక్ పోలీసుల చర్యలపై స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేసింది. పెండింగ్ చలాన్‌లున్నాయనే కారణంతో వాహనాన్ని ఆపి, వాహనదారుడిపై ఒత్తిడి తెచ్చి డబ్బులు వసూలు చేయడం సరికాదని పేర్కొంది. వాహన తాళాలు లాక్కోవడం, వాహనాన్ని సీజ్ చేయడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ తరహా చర్యల వల్ల ప్రజల స్వేచ్ఛ, గౌరవం దెబ్బతింటుందని కోర్టు అభిప్రాయపడింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం, ట్రాఫిక్ పోలీసులు వాహనాన్ని ఆపిన సమయంలో వాహనదారు స్వచ్ఛందంగా పెండింగ్ చలాన్‌లు చెల్లించడానికి ముందుకు వస్తే మాత్రమే డబ్బులు వసూలు చేయాలి. వాహనదారుడిపై ఎలాంటి బలవంతం ఉండకూడదని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ వాహనదారుడు చలానా చెల్లించడానికి ఇష్టపడకపోతే, ట్రాఫిక్ పోలీసులు చట్ట ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. రోడ్డు మీదే వివాదం సృష్టించడం, వాహనదారుడిని ఇబ్బంది పెట్టడం సరైన విధానం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ ఆదేశాలతో ట్రాఫిక్ చలాన్‌ల వసూలు ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని న్యాయనిపుణులు అభిప్రాయ పడుతున్నారు. చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, ఆ తరువాత చలానా వసూలు చేయడం ద్వారా వ్యవస్థ మరింత క్రమబద్ధంగా మారుతుందని భావిస్తున్నారు. అలాగే, ఈ తీర్పు వాహనదారుల హక్కులను కాపాడే కీలక నిర్ణయంగా భావిస్తున్నారు. ఇటీవల పెండింగ్ చలాన్‌ల సంఖ్య పెరగడంతో, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ల పేరుతో వాహనదారులను ఆపి చలానాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ట్రాఫిక్ పోలీసులకు స్పష్టమైన మార్గదర్శకంగా నిలుస్తాయని భావిస్తున్నారు.

## పార్టీ వ్యవహారాల్లో... నబీన్ నా బాస్

చెందిన యువ నాయకుడు నితిన్ నబీన్ సిన్హా పార్టీ జాతీయ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమం ఇందుకు వేదికైంది. బీజేపీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో 45 ఏళ్ల నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ ప్రకటించారు. మేరకు సర్టిఫికెట్‌ను ఆయనకు అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఐదో అంతస్తులోని చాంబర్‌లో ప్రస్తుత అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా నుంచి నబీన్ లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు బీజేపీ అతిరథ మహారథులంతా కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి, నయాబ్ సింగ్ సైనీ, ప్రమోద్ సావంత్, ముఖ్యమంత్రి పేమా ఖండు తదితరులు వీరిలో ఉన్నారు. మోదీతో పాటు వారంతా నబీన్‌ను స్వయంగా అధ్యక్ష చాంబర్లోకి తోడ్కొని వెళ్లారు. బీజేపీ చరిత్రలో అతి పిన్న వయస్కుడైన అధ్యక్షునిగా, బిహార్ నుంచి వచ్చిన తొలి సారథిగా నబీన్ నిలిచారు. బీజేపీకి ఆయన 12వ అధ్యక్షుడు. నబీన్ ఎన్నికను చరిత్రాత్మక ఘట్టంగా నడ్డా అభివర్ణించారు. ఇంతకాలం తనకు అన్నివిధాలా సహకరించిన పార్టీ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన నబీన్‌కు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను నవతరానికి ప్రతినిధి (మిలీనియల్)గా అభివర్ణించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. "ప్రభుత్వ నేతగా, ప్రధానిగా ఎంత అనుభవమున్నా అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఇకపై పార్టీపరమైన వ్యవహారాల్లో నితిన్ నాకు బాస్" అని చెప్పారు. ఆయన్ను పదేపదే 'గౌరవనీ యులైన' అంటూ సంబోధించారు. "యువకుడైన నబీన్ శక్తియుక్తులు, వ్యవస్థాగత వ్యవహారాల్లో ఆయనకున్న అపార అనుభవం పార్టీకి ఎంతగానో ఉపయోగపడనున్నాయి. పార్టీ భావి కార్యాచరణకు నబీన్ మార్గదర్శకత్వం వెలకట్టలేని ఆస్తి కానుంది" అన్నారు.

## ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఒకప్పుడు దావోస్‌కు వస్తే భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడి వాతావరణం చూస్తుంటే విజయవాడలోనో, తిరుపతిలోనో ఉన్నట్లు అనిపిస్తోంది. ఇది ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది" అని అన్నారు. ప్రపంచంలోని 195 దేశాల్లో తెలుగువారు ఉన్నారని, 148 దేశాల్లో ఎన్నార్టీ వ్యవస్థను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ప్రవాసాంధ్రులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, ఒకరు ఉద్యోగం చేస్తూ మరొకరు వ్యాపారం ప్రారంభించండి. 'ఒన్ ఫ్యామిలీ-ఒన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనేది మన విధానం. ఏపీలో వ్యాపారాలకు అపార అవకాశాలున్నాయి" అని సూచించారు. ఎన్నార్టీలను ప్రోత్సహించేందుకు రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా అవసరమైన మార్గనిర్దేశం చేస్తామని హామీ ఇచ్చారు. 'గతంలో నేను విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు చాలామంది విమర్శించారు. కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, అని ధీమా వ్యక్తం చేశారు. లోకేశ్, రామ్మోహన్ నాయుడు వంటి యువతకు ప్రభుత్వంలో, పార్టీలో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడంపై మాట్లాడుతూ, "విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించడం సాధ్యమా అని చాలామంది ఆందోళన చెందారు. కానీ కేవలం 18 నెలల కాలంలోనే రాష్ట్ర బ్రాండ్‌ను పునరుద్ధరించాం. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో ముందుకు వెళ్తున్నాం" అని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్ (రూ. 1 లక్ష కోట్లు), ఏఎం గ్రీన్ (10 బిలియన్ డాలర్లు) వంటి భారీ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ 18 వ వార్డ్ కౌన్సిలర్‌గా మీ ముందుకు వస్తున్న: రాతుల వినోద్‌నాయక్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : చౌటుప్పల్ మున్సిపాలిటీ లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని రాతుల వినోద్ నాయక్ (సోను నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 18వ వార్డు హనుమాన్ నగర్ లో రాతుల వినోద్ నాయక్ (సోను నాయక్)ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాలు చేశారు. 18వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు,వార్డు ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు, ముఖ్యంగా వార్డు సమస్యల్లో నీటి సమస్య, డ్రైనేజీ సమస్య ఉందని, మొదటగా ఈ రెండు సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.కష్టం విలువ తెలిసిన నాయకుడు, ప్రతి ఒక్కరిని పేరు పెట్టి ఆప్యాయంగా పిలిచే నాయకుడు.18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి 24 గంటలు అందుబాటులో ఉండే నాయకుడిని, నాయకుడిని కాదు ప్రజ నాకు ఊహ తెలిసినప్పటి నుండి ఈ హనుమాన్ నగర్ కాలనీలోనే ఉంటున్న అక్కడ సమస్యలు ఏంటో నాకు పూర్తిగా తెలుసు మాటలు చెప్పడం కాదు నాకు అవకాశం ఇస్తే చౌటుప్పల్ పట్టణంలో ఉన్న 20 వార్డులలో అన్ని వార్డుల కంటే 18 వ వార్డు అంటే ఏంటో అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు

## ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి: పవన్ కల్యాణ్

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యంగా చేపట్టిన 'గ్రీన్ కవర్' ప్రాజెక్టును ఉగాది నుంచి అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) పండుగలోపు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలూ త్రికరణ శుద్ధిగా పాలుపంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ా మంగళవారం సచివాలయంలో '50% గ్రీన్ కవర్' ప్రాజెక్టుపై అటవీ, పర్యావరణ శాఖలతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనం నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం పచ్చదనం ఉండగా, వచ్చే నాలుగేళ్లలో దీనిని 37 శాతానికి పెంచాల్సి ఉందని, ఇందుకోసం 9 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటాలని వివరించారు. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పవన్ సూచించారు. పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటాలని, తీర ప్రాంతాల్లో ఉప్పునీటిని, పెనుగాలులను తట్టుకునే స్థానిక జాతుల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టును కూడా సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే పండ్ల మొక్కలు, కాలువ గట్ల వెంబడి మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులపై ఆయనతో చర్చిస్తానని పవన్ అన్నారు. ఫిబ్రవరి 5న జరిగే తదుపరి సమావేశానికి పూర్తిస్థాయి ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

## చాగోస్‌లా కావొద్దనే...

లండన్/దావోస్: గ్రీన్‌లాండ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు తాను చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. "బ్రిటన్ వంటి దేశమే మారిషస్ నుంచి అప్పుడెప్పుడో కొనుగోలు చేసిన చాగోస్ దీవులపై అధికారాన్ని అకారణంగా తిరిగి ఆ దేశానికి వదిలేసుకుంటోంది. అక్కడి డీగో గార్షియా దీవుల్లో అమెరికాకు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన నావిక, బాంబర్ స్థావరాలున్నాయి. వాటి భద్రత ప్రశ్నార్థకంగా మారిందిప్పుడు. గ్రీన్‌లాండ్ విషయంలోనూ అలాంటిది జరగొద్దనే ఆ దీవి అమెరికా చేతిలో ఉండాలని చెబుతున్నాను" అని సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్‌సోషల్‌లో రాసుకొచ్చారు! 'నాటోకు చెందిన అత్యంత తెలివైన సభ్య దేశం' ఇలాంటి తెలివి తక్కువ పనికి దిగుతోందంటూ బ్రిటన్‌ను ఎద్దేవా కూడా చేశారాయన. "బ్రిటన్ కనబరిచిన ఈ బలహీనతను చైనా, రష్యా కచ్చితంగా గమనించే ఉంటాయి. గ్రీన్‌లాండ్‌పై మరింత దూకుడు పెంచే ఆలోచన కూడా చేస్తుండి ఉంటాయి" అని చెప్పుకొచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలను బ్రిటన్ ఖండించింది. ాగోస్ దీవులను మారిషస్‌కు అప్పగించాలన్న నిర్ణయం పూర్తిగా సబబేనని పేర్కొంది. చాగోస్ దీవుల్ని రెండు శతాబ్దాల క్రితం మారిషస్ నుంచి బ్రిటన్ కారుచౌకగా కొనుగోలు చేసింది. వాటిని మారిషస్‌కు తిరిగిచ్చేలా, డీగో గార్షియా దీవిని మాత్రం 99 ఏళ్ల లీజుకు బ్రిటనే అట్టిపెట్టుకునేలా గతేడాది ఒప్పందం కుదిరింది. అప్పుడు దాన్ని స్వాగతించిన ట్రంప్ ఇప్పుడు మాత్రం తప్పుబడుతున్నారుద

## గ్యారంటీల ముసుగులో ప్రజాధనం దోపిడీ

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దీర్ఘకాలం పాటు విచారించడంపై తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర దుమారం చెలరేగింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు ఏడు గంటల పాటు కొనసాగిన ఈ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో స్పందించారు. మంత్రుల అవినీతి, సీఎం బావమరిది కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనపై కక్షసాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన విచారణ సాయంత్రం వరకు కొనసాగింది. సిట్ అధికారులు ఎస్పీ నారాయణరెడ్డి, ఏసీపీ వెంకటగిరి హరీశ్‌రావును ప్రశ్నించారు. విచారణ సమయంలో హరీశ్‌రావు వెంట వచ్చిన న్యాయవాదులను పోలీస్ స్టేషన్‌లోకి అనుమతించకపోవడం వివాదాస్పదంగా మారింది. మరోవైపు జూబ్లీహిల్స్ పీఎస్ పరిసరాల్లో భారీగా పోలీసులు మోహరించి శాంతిభద్రతలను కట్టుదిట్టం చేశారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని సోమవారం సిట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. జిల్లా పర్యటనలో ఉన్న హరీశ్‌రావుకు కోకాపేటలోని ఆయన నివాసంలో నోటీసులు అందజేశారు. విచారణ ముగిసిన వెంటనే మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు, ఈ మొత్తం వ్యవహారాన్ని రాజకీయ ప్రతీకారంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది వేల కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి పాల్పడ్డారని తాను బయటపెట్టినందుకే తనపై ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తీసుకొచ్చారని మండిపడ్డారు. సీఎం, ఆయన బావమరిది కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు మోపారని, దీనికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు.

# రాయికల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 20జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో మంగళవారం రోజున నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకర్, కోశాధికారిగా కడుకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా యాచమనేని కిరణ్ బాబు, సింగని శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శిగా తిరుమల శంకర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎద్దండి ముత్యం రాజు రెడ్డి కార్యవర్గ సభ్యులుగా గంగాధరి సురేష్, కళ్ళెం శ్రీనివాస్, ఎద్దండి జితేందర్ రెడ్డి, తీగుళ్ళ గోపాల్ రెడ్డి, కనికరపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, పర్యవేక్షకులుగా గుర్రాల వేణు, పటేల్ నరేందర్, నాగమల్ల శ్రీకర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## "ఆరోగ్య మంత్రికి "గాంధీ మెడికల్? ఫోరెన్సిక్ సదస్సుకు ఆహ్వానం

కల్వకుర్తి జనవరి 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- గాంధీ మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్?లో 2026 ఏప్రిల్ 11,12, తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ స్టేట్ కాన్ఫరెన్స్ కు ముఖ్య అతిథిగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని హాజరుకావాలని మంగళ వారం గాంధీ మెడికల్ కాలేజ్ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కృపాల్ సింగ్ , అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సందీప్, డాక్టర్ సూరజ్, మరియు డాక్టర్ లక్ష్మీకాంత్ కలిసి రాష్ట్ర మంత్రి ని సవినయంగా ఆహ్వానించారు.ఆరోగ్య మంత్రి సానుకూలంగా స్పందించి, సదస్సుకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు.



## ప్రజాస్వామ్య గొంతు నొక్కి ఉద్యమాన్ని ఆపలేరు.

### - జేఏసీ నేతల ను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు

కల్వకుర్తి జనవరి 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మంగళవారం ఊర్కొండ పేట బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న నేపథ్యంలో, గత పది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ఊర్కొండ మండల జేఏసీ నాయకులు తమ ప్రజాస్వామ్య హక్కుగా నిరసన వ్యక్తం చేయడానికి ప్రయత్నించగా, వారిని అడ్డుకునే ఉద్దేశంతో అర్ధరాత్రి అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేసి కల్వకుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్?కు తరలించడం జరిగింది.అర్ధరాత్రి వేళ ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ యంత్రాంగం మరియు స్థానిక ఎమ్మెల్యే దుర్మార్గపు చర్యకు నిదర్శనం. ప్రజాస్వామ్యంలో శాంతియుత ఉద్యమాలను, ఉద్యమ నాయకులను అణిచివేయాలనే ప్రయత్నాన్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు.ఈ అరెస్టులను అడ్డుపెట్టుకొని ఉద్యమాలను ఆపగలమని ప్రభుత్వం భావిస్తే అది వారి అపోహ మాత్రమే. ప్రజాస్వామ్యబద్ధంగా సాగుతున్న ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని హెచ్చరిస్తున్నాం.అత్యంత త్వరలో జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కూడా ఏమాత్రం వెనుకాడబోమని స్పష్టంగా సవాలు విసిరారు.ఈ అక్రమ అరెస్టుల్లో జేఏసీ ఉద్యమ నాయకులునిరంజన్ గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, చిన్న, దివాకర్ గౌడ్, అరవింద్ గౌడ్ ఉన్నారు.



## నిర్లక్ష్యం వద్దు -- అధికారుల తోఎమ్మెల్యే సమీక్ష

### - కసి రెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి, జనవరి 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా గౌరవ ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో కల్వకుర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎలక్ట్రిసిటీ మరియు హౌసింగ్ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా ఇందిరమ్మ గృహ పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లుల అంశంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే ఇళ్లు పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు విడుదల కాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ కారణంగా అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు మంజూరు చేసి, చెల్లింపులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎలక్ట్రిసిటీ సరఫరాకు సంబంధించిన సమస్యల పై కూడా చర్చ జరిగింది. ట్రాన్స్?ఫార్మర్లు, విద్యుత్ లైన్లు, కొత్త కనెక్షన్లు, లోడ్ సమస్యలు వంటి అంశాలను ప్రాంతాల వారీగా సమీక్షించి, ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాగో భాగ్యనగరొ ఛలో బాలాపూర్

### --హిందువుల ధర్మ రక్షణ సభను విజయవంతం చేద్దాం శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 : భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్?లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో మండల బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్?చార్జ్ అందెల శ్రీరాములు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మండల నాయకులకు కరపత్రాలు అందజేసి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందువును జాగృతపరచి శనివారం నాడు జరగబోయే ధర్మరక్షణ సభకు వచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు



సుదర్శన్ యాదవ్, మాజీ అధ్యక్షులు మాధవచారి, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, వివిధ క్షేత్రాల నాయకులు పాల్గొన్నారు.

## తన్నీరు హరీష్ రావుకు సంఘీభావం తెలిపిన బిఆరచవతీతీచస్ నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 : మంగళవారం సిట్ విచారణ కు తన్నీరు హరీష్ రావు హాజరువుతున్న సందర్భంలో తెలంగాణ భవన్ లో బిఆరచవతీతీచస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామ రావు మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సిట్ విచారణకు హాజరయ్యే ముందు మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు టి. హరీష్ రావు కి సంఘీభావంగా తెలంగాణ భవన్ లో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితమ్మ నమ్మిన బంటు అనుచరుడు బిఆరచవతీతీచస్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుల అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆరచవతీతీచస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం నాయకులు భారీ ఎత్తున తెలంగాణ భవన్ కు చేరుకుని జై హరీష్ రావు అనే నిదానాలతో వారికి సంఘీభావం తెలపడం జరిగినది..ఈ సందర్భంగా కామేష్ రెడ్డి మాట్లాడుతూ లోట్టపీస్ కేసు లో హరీష్ రావ్ ముచ్చట లేదని కోర్ట్ లే కేసు కొట్టేశాక మల్ల నోటీసులు ఇవ్వడం ఏంటో విచారణకు పిలవడం ఏంటో ఇదో ఎదో రాక్షసానందం కాకుంటే ఇంకేముందని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాలను బయట పెడుతున్నందుకే అక్రమ కేసులో బీఆరచవతీతీచస్ నాయకులకు వరుస నోటీసులు ఇస్తున్నారని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి అతని బంధువులు మరియు కాంగ్రెస్ మంత్రులు చేస్తున్న అక్రమాలను ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తూ వస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టి వేధించడం రేవంత్ కు అలవాటుగా మారింది అని అన్నారు. మీరెన్ని రాజకీయ కక్ష సాధింపులు చేసినా మీ ఆరు గ్యారెంటీలు అమలు



అయ్యేవరకూ బీఆరచవతీతీచస్ పోరాటం ఆపదు.. మీ ప్రతీకార రాజకీయాలకు మూల్యం చెల్లించుకోక తప్పదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమ్మక్క - సారక్క, భద్రకాళి అమ్మవారి మీద ప్రమాణం చేసి మాట తప్పిన నీకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాతపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని కామేష్ రెడ్డి తెలిపారు.వారి వెంట మహేశ్వరం నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి

మండల సర్పంచ్ ల ఫోరమ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను భువనగిరి మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి, హోటల్ వివేవరా లో భువనగిరి నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మాజీ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిగారి చే ఆవిష్కరణ చేయించారు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆరచవతీతీచస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బీరు మల్లయ్య , మాజీ ఎంపీపీ, అతికం లక్ష్మి నారాయణ గారు,సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి ర్యాకల సంతోష శ్రీనివాస్ ,మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంచి మల్లయ్య భువనగిరి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి గార్లు మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు మరియు దీ=ా నాయకులు పాల్గొన్నారు.



## అల్లీపూర్ లో వ్యవసాయ ఎగుమతి అవకాశాలపై రైతులకు అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 20

మంగళవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అల్లీపూర్ రైతువేదిక యందు అగ్రి ఇన్నోవేషన్ స్పోక్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలాస, వారి ఆధ్వర్యంలో వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (ఏపిఈడిఏ) వారితో కలిసి " వ్యవసాయ ఎగుమతులు మరియు ఎగుమతి అవకాశాలపై రైతులు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థల " కోసం రైతు అవగాహన, ఎగుమతుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో ఏపిఈడిఏ హైదరాబాద్ నుండి బిసినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఖాదర్ గారు వచ్చి వ్యవసాయా ఎగుమతులు మరియు ఎగుమతుల అవకాశాలపై అవగహనా కల్పించారు. అదేవిధంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు అయిన వై. స్వాతి వరిలో, మామిడిలో వచ్చే పురుగుల గురించి, యన్. సుమలత తెగుళ్ల గురుంచి, డా. రవి వరిలో వచ్చే జింక్ దాతు లోపలక్షణాలు నివారణ తెలిపారు, కే. రామక్రిష్ణ నేరుగా విత్తు వరికి, నాటు వేసుకొని సాగు చేస్తున్న వరికి తేడాలు, కలుపు నివారణ వివరించారు అదే విధంగా మామిడి ప్రధాన యాజమాన్య పద్ధతుల గురుంచి డా. కే. స్వాతి వివిరించారు.అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ మండల అధికారి ముక్తీశ్వర్, ఏ. ఇ. ఓ సతీష్, అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల సంఘ అధ్యక్షులు



అత్తినేని శంకర్, డైరెక్టర్ లు రాజన్న, రాజలింగం, దేవేందర్, తిరుమల శంకర్, సీఈఓ రాకేష్, గ్రామ సర్పంచ్ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచు వినయ్, మాజీ సర్పంచు రమేష్, అభ్యుదయ రైతులు మెక్కొండ రాంరెడ్డి, శెట్పల్లి అశోక్ , వార్డ్ సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గోని ఈ కార్యక్రమముని విజయవంతం చేసారు.

# ప్రభుత్వ కళాశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

### -జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి బి.నారాయణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 20

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్-711 ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ -2026 ను మంగళవారం రోజున ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులకు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని పేర్కొన్నారు. జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు గురించి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, వారితల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో అధ్యాపకులు ముందుండాలని, ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి. నర్సయ్య, ప్రధాన కార్యదర్శి



డా.పి.తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నంచర్ల రాజేష్, సిహెచ్ నర్సయ్య, రాజేందర్, ఎస్. రాజేంద్ర ప్రసాద్, మేఘ శ్యాం, రాజు, లక్ష్మణ్, రామ్ ప్రసాద్, తిరుపతి, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘ భవనానికి నిధులు కేటాయించాలి

దేవరకొండ జనవరి 20 వార్త మిర్రర్ :దేవరకొండ లో బ్రాహ్మణ సంఘ భవనానికి నిధులు కేటాయించాలని బ్రాహ్మణ సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు కురుమేటి రవి ప్రసాద్ శర్మ ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం దేవరకొండ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంఘం సమావేశంలో మాట్లాడారు ఎమ్మెల్యే బాలు నాయక్ తో పాటు దాతలు ముందుకు వచ్చి భవన నిర్మాణం పూర్తయ్యేలా సహకరించాలని కోరారు పేద బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు సంఘ భవనానికి సురభి కృష్ణమూర్తి శర్మ చంద్రశేఖర్ శర్మలు తమ వంతుగా విరాళం అందజేశారు ఈ సమావేశంలో సంఘం నాయకులు వైద్యుల కృష్ణమూర్తి శర్మ శ్రీనివాస్ శర్మ గంప శశి ప్రభాకర్ శర్మ నరహరి రావు వెంకట్రావు శర్మ తదితరులు పాల్గొన్నారు.



## వనస్థలిపురం సగర సంఘం నాయకులు ఆంజనేయులు సగర, రామ్మోహన్ సగర ఆధ్వర్యంలో

### సగర విద్యార్థినీ, విద్యార్థులకు రిపబ్లిక్ డే సెలబ్రేషన్ పై వ్యాసరచన పోటీలు



వనస్థలిపురం మిర్రర్ ప్రతినిధి

ఎల్ బి నగర్ వనస్థలిపురం సగర సంఘం ఆధ్వర్యంలో సగర విద్యార్థిని విద్యార్థులకు జనవరి 26 రిపబ్లిక్ డే పై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు, వనస్థలిపురం సగర సంఘం అధ్యక్షులు ఆంజనేయులు సగర, జనరల్ సెక్రెటరీ సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. 5.వ తరగతి 10.వ తరగతి వరకు ఒక సెక్షన్ గా, 10.వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఒక సెక్షన్ గా ,ఇంటర్ నుంచి పై వాళ్లకు మరొక సెక్షన్ గా పరిగణించబడుతుంది అన్నారు ఈ వ్యాసాలను రాసి 24వ తేదీ వనస్థలిపురం సగర సంఘం ఆఫీసులో అందజేయాలని 26వ తేదీన టెన్త్ క్లాస్ వరకు ఫస్ట్/ సెకండ్ బహుమతులను, ఇంటర్ నుంచి ఆ పై వరకు ఫస్ట్/ సెకండ్ బహుమతులను ఇవ్వబడుతుందని తెలిపారు ఈ వ్యాసరచన పోటీలకు తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించవలసిందిగా కోరారు

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే (టి ఆర్ పి) అభ్యర్థులను గెలిపించండి

### - తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి సికిలమెట్ల సతీష్ పిలుపు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని తెలంగాణ రాజ్యాధికార మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి శికిలమెట్ల సతీష్ పిలుపునిచ్చారు.మాట్లాడుతూ చౌటుప్పల్, చండూరు మున్సిపల్ పట్టణంగా ఏర్పడ్డ తర్వాత గత పాలకులు పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధం వంటి ప్రాథమిక సమస్యలను కూడా సరిగా పరిష్కారం చేయలేకపోయారని విమర్శించారు. పట్టణంలో నివసిస్తున్న అనేకమంది పేదలకు నేటికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానంగా పట్టణంలో ఉన్న చేనేత కార్మికులు మరియు వివిధ సంఘటిత, అసంఘటిత కార్మికులు కూడా తమ నివాస ప్రాంతాల్లో ఉన్న మౌలిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బలమున్న స్థానాలలో టి ఆర్ పి అభ్యర్థులు పోటీ చేస్తారని ప్రజలు నీతిగా, నిజాయితీగా పనిచేసే టి ఆర్ పి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.వార్డుల్లో ఉండే డ్రైనేజీలు, నీటి సమస్యలు, విద్యుత్తు సమస్య, రోడ్లు, పార్కులు, వార్డుల అభివృద్ధి జరగాలన్న, పట్టణం అభివృద్ధి కోసం నిజాయితీగా పోరాడాలన్న టి ఆర్ పి వారికే సాధ్యమవుతుందని తెలిపారు. అలాంటి వారికి ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు



## రాయికల్ లో డీటీఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 20

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం విద్యాధికారి శ్రీ శ్రీపతి రాఘవులు చేతుల మీదుగా డిటిఎఫ్ క్యాలెండర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాయ్స్) రాయికల్ నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఈ ఓ శ్రీ రాఘవులుకు డీటీఫ్ 2026 డైరీ ని బహుకరించడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల విద్యాధికారి శ్రీ రాఘవులు రాయికల్ డీటీఫ్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ ఎనుముల శంకరయ్య, మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ నాంపల్లి హరికృష్ణ, డీటీఫ్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, సభ్యులు శ్రీ రాజశేఖర్, జే .నరేష్ పాల్గొన్నారు.

## వార్డ్ సభ్యునికి ఘన సన్మానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 20 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామ పంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యుడిగా గెలుపొందిన బి.జె.పి నాయకులు మ్యాకల రాజు ని భారతీయ జనాతా పార్టీ రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.



## తొలివార్త దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన. మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి.

వార్త మిర్రర్ చౌటుప్పల్, ప్రతినిధి జనవరి20

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో తొలివార్త దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటున్న మీడియా ప్రజలకు సమాచారంతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలను స్పష్టంగా తెలియజేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.తొలి వార్త దినపత్రిక చౌటుప్పల్ ప్రతినిధి కూచిమల్ల భగవంత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆరచవతీతీచ అంజయ్య,సీనియర్ అసిస్టెంట్ రఘుపతి,ఆరచవతీతీచ దీప,కట్ట సాయి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల దరఖాస్తుల స్వీకరణ




దేవరకొండ జనవరి 20 వార్త మిర్రర్ :

దేవరకొండ మండలం పెంచికల్ పహాడ్ లోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం ఆశీర్వాదం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 194 ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది అని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రవేశాల కోసం ఈనెల 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అంతేకాకుండా ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19వ తేదీన నిర్వహిస్తామని తెలియజేశారు. విద్యార్థులు అర్హత పరీక్ష ఫీజు జనరల్ కేటగిరి వారికి 250 రూపాయలు ఎస్సీ ఎస్టీ బీసీ వి డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు 125 రూపాయలు ఆన్లైన్లో రుసుము చెల్లించాలని తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఆంగ్లం మధ్యమ బోధనతో పాటు డిజిటల్ తరగతి గదులు క్రీడాస్థలం ప్రయోగశాలలో గ్రంథాలయం అన్ని సౌకర్యాలతో పాటు వివిధ జాతీయస్థాయి పోటీ పరీక్షలకు కూడా ఉపాధ్యాయులు సన్నద్ధం చేస్తారని వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఈ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9849941334 నెంబర్ కు సంప్రదించాలని వారి కోరారు.

# వసంత పంచమి పేరుతో అక్రమంగా అడ్మిషన్లను నడుపుతున్న ప్రైవేట్ స్కూల్ సంస్థలపై చర్యలు తీసుకోవాలి..

### మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ ,తిగుళ్ళ శ్రీనివాస్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 20

చౌటుప్పల్ ఇంచార్జ్ ఎంఈఓ కి వినతి పత్రం ఎసచవతీతీచఫచవతీతీచ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎసచవతీతీచఫచవతీతీచ మండల అధ్యక్షు కార్యదర్శిలు దాసరి ప్రకాష్, తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఇప్పటికే పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్యార్థుల నుండి వేల రూపాయలను వసూలు చేస్తూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులే ప్రధాన ఎజెండగా నడిపిస్తున్న ప్రవేట్ విద్యాసంస్థల యజమాన్యాలు 2025-26 విద్యా సంవత్సరం పూర్తి కాకముందుకే విద్యార్థుల నుండి ఉచిత అడ్మిషన్ పేరుతో అడ్మిషన్లు ప్రారంభించారని ఇలా చేయడం వల్ల విద్యార్థుల నుండి ముందే సంబంధిత పత్రాలను తీసుకొని తరువాత విద్య సంస్థ యొక్క ప్రవర్తన నచ్చకపోవడం వల్ల వేరే విద్యాసంస్థలోకి వెళ్లడం కోసం ప్రయత్నిస్తే వారిని నానారకాలుగా ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది కావున విద్యా సంవత్సరం పూర్తికాకముందే విద్యార్థుల నుండి ఉచిత అడ్మిషన్లను తీసుకుంటున్న విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎసచవతీతీచఫచవతీతీచ చౌటుప్పల్ మండల కమిటీ పక్షాన తమరిని కోరుతున్నాము లేనియెడల ఎసచవతీతీచఫచవతీతీచ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచఫచవతీతీచ మండల ఉపాధ్యక్షులు దోనూరు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు

# 'అరైవ్ అలైవ్' ప్రచారంలో ట్రావెల్స్ డ్రైవర్లకు ఓయూ ట్రాఫిక్ పోలీస్ ల అవగాహన




సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 20:

'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్ స్టీల్ బ్రిడ్జ్ సమీపంలో, కట్ట మైసమ్మ ఆలయం ఎదురుగా ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సీనియర్ ట్రాఫిక్ అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ, ఓం సాయి ప్రైవేట్ ట్రావెల్స్?కు చెందిన యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు. సుమారు 20 నుంచి 30 మంది ట్రావెల్స్ యజమానులు, డ్రైవర్లు ఈ అవగాహన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో సీట్?బెల్ట్ ధరించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకాన్ని పూర్తిగా నివారించడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయకూడదని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు.డ్రైవర్లు, ప్రయాణికులు, ఇతర రహదారి వినియోగదారుల భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనల పాటన అత్యంత అవసరమని అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 20 :

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని పరిపాలనా భవన్?కు వచ్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను ఉస్మానియా విశ్వవిద్యాలయం తీవ్రంగా ఖండించింది. ప్రజాప్రతినిధిగా, చట్టసభ సభ్యుడిగా ఎమ్మెల్సీ పట్ల విశ్వవిద్యాలయానికి పూర్తి గౌరవ భావం ఉందని ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఓయూకు వచ్చిన సమయంలో వైస్? ఛాన్స్?లర్?, రిజిస్ట్రార్? సహా అధికారులు పారిపోయారంటూ చేసిన వ్యాఖ్యలను పునరాలోచించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాస్తవానికి ముందుగా నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి సమావేశానికి హాజరయ్యేందుకు ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం వెళ్లారని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే అధికారులెవరినైనా ఆయనను స్వాగతించేందుకు డిప్యూట్ చేసేవారమని తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఆయన ఎప్పుడైనా ముందస్తు సమాచారంతో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రావచ్చని, వైస్? ఛాన్స్?లర్? సహా సంబంధిత అధికారులతో సమావేశం కావచ్చని పేర్కొన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం అన్ని వర్గాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగులతో కూడిన విద్యా సంస్థ అని, ఇక్కడ పాలన పూర్తిగా నియమ నిబంధనలకు లోబడి కొనసాగుతుందని రిజిస్ట్రార్ గుర్తు చేశారు.ఒక అధ్యాపకుడి సస్పెన్షన్ అంశానికి సంబంధించి అంతర్గత కమిటీల నివేదికల ఆధారంగానే పరిపాలనా చర్యలు తీసుకున్నామని, ఆ నిర్ణయంలో వ్యక్తిగత లేదా సామాజిక నేపథ్యాలకు ఎలాంటి ప్రాధాన్యం లేదని స్పష్టం చేశారు. సదరు అధ్యాపకుడు ఈ అంశంపై కోర్టును ఆశ్రయించినందున, న్యాయస్థాన పరిధిలో ఉన్న విషయంపై విశ్వవిద్యాలయం మరింతగా స్పందించలేదని తెలిపారు.చదువుల నిలయమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణ ప్రజల ఆస్తి అని పేర్కొన్న ఆచార్య నరేష్ రెడ్డి, ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను ఆయనే పునరాలోచిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నితిన్ నబిన్ నాయకత్వంలో బీజేపీ పార్టీ బలోపేతం..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 20

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ,రూరల్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ చౌటుప్పల్ మున్సిపాలిటీ సమీపం బస్టాండ్ దగ్గర బిజెపి శ్రేణులు జైశ్రీరామ్ నినాదంతో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత దూకుడుగా ఉంటుందని రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,భవనం మధుసూదన్ రెడ్డి,జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,పోలోజు శ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకని మల్లేశం,ఆల చిరంజీవి,వనం ధనంజయ,పకీరు శ్రీనివాస్ రెడ్డి, బత్తుల జనార్ధన్, కడవేరు పాండు,ఉష్కాగుల నాగరాజు,జాల మల్లేశం,చేకూరి వెంకటేశం, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో మాత కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 20

వాసవి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా లాలాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాలాపేట్ లోని శాంతినగర్ రామాలయంలో వాసవిమాత కు అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి, వాసవి చరిత్రను పఠించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షుడు నేతి రాములు గుప్తా, అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్ గుప్తా, పందిరి సాంబశివరావు గుప్తా తోపాటు కార్యవర్గ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# “అరైవ్ అలైవ్ ప్రచారం” మరియు “జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం- -2026” సందర్భంగా రహదారి భద్రతా అవగాహన...ఏసీపీ ట్రాఫిక్ అడ్మిన్ లక్ష్మణ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 20....అరైవ్ అలైవ్ ప్రచారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం (8వ రోజు) లో భాగంగా లక్ష్మణ్, ఏసీపీ (ట్రాఫిక్ అడ్మిన్) పర్యవేక్షణలో బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం అంబర్పేట్ లోని జిందా తిలస్మాత్ కర్ఖానా, చిక్కడపల్లి లోని బయోలాజికల్ ఈ లిమిటెడ్ కంపెనీల ఎంప్లాయిస్ అండ్ స్టాఫ్ కు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, ఏసీపీ ట్రాఫిక్ అడ్మిన్ మాట్లాడుతూ రోడ్ పై మన భద్రతతో పాటు ఇతరుల భద్రత కోసం రహదారి, ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన ఆవశ్యకత గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వాడకం, జీబ్రా క్రాసింగ్ల వినియోగం మరియు ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ జోన్ ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీనివాస్ హాజరై ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి అని చెప్పారు. బాధ్యతగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం మన అందరి బాధ్యత అని ప్రజలకు వివరించారు.బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన మానవ ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. కారు సీట్ బెల్టు ఉపయోగించకపోవడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, రెడ్ సిగ్నల్ జంపింగ్, అతి వేగం, ట్రిపుల్ రైడింగ్ వలన కలిగే ప్రమాదాల గురించి మరియు పాదచారులు జీబ్రా లైన్స్ ఉపయోగించడం వలన కలిగే లాభాలు వివరించారు.ఈ కార్యక్రమంలో సుమారు 375 కంపెనీల ఉద్యోగస్తులు ఒ స్టాఫ్ , మోహన్ -సీనియర్ మేనేజర్, బాషా- అసిస్టెంట్ మేనేజర్, తిరుపతి రెడ్డి జనరల్ సెక్రెటరీ మరియు చిక్కడపల్లి, కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఏడుకొండలు, కౌశిక్, టిటిఐ బేగంపేట్ సిబ్బంది సాయికుమార్, కృష్ణ పాల్గొన్నారు.

# స్వచ్ఛ మేడారానికి అందరం సహకరిద్దాం: ప్రజా ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి పిలుపు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 20:

గత 14 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, స్వచ్ఛభారత్ నిర్మాణమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థ (ఔశీతీశ్రీం జుఅజఱతీశీఅఎవఅ్ ాతీస్త్రుఱఅఱఓ్ఱశీఅ) మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీల పండుగైన మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతర--2026ను (జనవరి 28 నుంచి 31 వరకు) జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా, ప్రపంచవ్యాప్త అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన ‘స్వచ్ఛ మేడారం’ పోస్టర్లు, క్లాత్ బ్యానర్లను ప్రజా ఐఏఎస్ అధికారి శ్రీ పరికిపండ్ల నరహరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్ర, ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, కోశాధికారి ఎండి. రెజ్వన్, స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ. జోత్స్నారావు, జాతీయ కార్యదర్శి సిహెచ్. సాగర్, జాతీయ యువజన కార్యదర్శి సుమెర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ, “పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం. దేశంలో ఏ సంస్థ చేయలేని విధంగా గత 14 ఏళ్లుగా వీరు చేపడుతున్న ఉద్యమం గొప్పది. దీనికి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. నేను ఇండోర్ జిల్లా కలెక్టర్?గా ఉన్న సమయంలో ప్రజల సహకారంతో ‘స్వచ్ఛ ఇండోర్’ను నిర్మించగలిగాం. వరుసగా ఎనిమిది సార్లు దేశంలోనే అత్యుత్తమ స్వచ్ఛ నగరంగా ఇండోర్ నిలవడం మనందరికీ గర్వకారణం. అదే స్ఫూర్తితో ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేస్తుండటం సంతోషకరం. దేశవ్యాప్తంగా కోట్లాది భక్తులు తరలివచ్చే మేడారం మహా జాతరను ప్లాస్టిక్ రహితంగా, కాలుష్య రహితంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది” అని తెలిపారు. కలయిక ఫౌండేషన్ చైర్మన్ చీరాల నారాయణ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య పర్యావరణ కాలుష్యమని, దాన్ని నివారించేందుకు ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. స్వచ్ఛ మేడారం లక్ష్యంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలని ఆయన కోరారు. ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్ర మాట్లాడుతూ, “ప్రకృతి ఉపాధ్యాయుడు -- ప్రకృతి మా భవిష్యత్తు” అనే నినాదంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా 2,000కు పైగా పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులకు పర్యావరణ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గత 14 ఏళ్లుగా మేడారం జాతరలో ‘సేవ్ మేడారం -- క్లీన్ మేడారం’ కార్యక్రమం ద్వారా లక్షలాది జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కృషిని రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించడం తమకు మరింత ఉత్సాహాన్నిచ్చిందన్నారు. ఈసారి 22 భారతీయ భాషల్లో అవగాహన బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి మాట్లాడుతూ, విద్యార్థులు, యువత, మహిళలను కేంద్రంగా చేసుకుని బడిని--గుడిని అనుసంధానిస్తూ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. జాతీయ యువజన కార్యదర్శి సుమెర్ మాట్లాడుతూ, గత నాలుగు నెలలుగా తెలంగాణ వ్యాప్తంగా వందలాది ర్యాలీలు నిర్వహించి, వేలాది మంది విద్యార్థులతో మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడబోమని ప్రతిజ్ఞ చేయించామని తెలిపారు. జాతర సమయంలో భారీ ప్రదర్శనలు నిర్వహించి భక్తుల్లో మరింత చైతన్యం తీసుకొస్తామని, మేడారంలోని జీవవైవిధ్యాన్ని, వనదేవతల సహజ సౌందర్యాన్ని కాపాడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# ఓయూలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



డీ.బీ.ఎస్.ఏ ఆధ్వర్యంలో నిర్వహణ

సికింద్రాబాద్, జనవరి 20 (వార్త మిర్రర్):డీ.బీ.ఎస్.ఏ -- దళిత్ బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, వివిధ బహుజన సంఘాల సమక్షంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ముందు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇఫ్లూ విశ్వవిద్యాలయ అధ్యాపకులు ప్రొఫెసర్ పంథాకాల శ్రీనివాస్, చరిత్ర విభాగం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ఇందిరా హాజరై ప్రసంగించారు. సావిత్రిబాయి పూలే జీవితం, ఆమె ప్రారంభించిన విద్యా ఉద్యమం, కులవ్యవస్థ మరియు పురుషాధిక్యతపై సాగించిన పోరాటాన్ని వారు విశ్లేషించారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని స్పష్టంచేస్తూ, మహిళా విద్య, సామాజిక సమానత్వం, న్యాయసమాజ నిర్మాణంలో సావిత్రిబాయి పూలే పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీబీఎసచవతీతీచ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే కేవలం విద్యావేత్త మాత్రమే కాకుండా బహుజన మహిళల విముక్తికి దీపశిఖగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వమని అన్నారు. చదువు హక్కుగా మారినప్పుడే సమాన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, నేటి విద్యార్థులు ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టి సామాజిక మార్పుకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. బహుజన ఉద్యమాల ఐక్యత ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.వివిధ బహుజన సంఘాల నాయకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని సావిత్రిబాయి పూలే ఆశయాలైన విద్యా సమానత్వం, లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో చైతన్యాన్ని రేకెత్తించడంతో పాటు, సావిత్రిబాయి పూలే చూపిన మార్గం నేటి తరానికి కూడా ఎంత ప్రాసంగికమో మరోసారి చాటిచెప్పాయి.ఈ కార్యక్రమంలో బీఎసచవతీతీచఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు వేల్పుల సంజయ్, జై భారత్ రాష్ట్ర అధ్యక్షులు ముప్పారం ప్రకాష్, మహాజన గళం వ్యవస్థాపక అధ్యక్షుడు సురేష్ మహాజన, బీఎస్యూవ్యవస్థాపక అధ్యక్షులు కత్తి వీరన్న, టీవీయూవీ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బద్రి, ఎస్?ఎస్?ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేష్, ఎస్?ఎస్?ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, జై భారత్ గళ్ల గణేష్, డీబీఎసచవతీతీచ విద్యార్థి నాయకులు సైదులు, రవీందర్, అజయ్, ఆజాం భాయ్, మహమ్మద్ భాయ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డిండి ఆశలకు గండి కొట్టకండి.

**నక్కల గండి కంటే డిండి ఎత్తి పోతల పథకమే బెటర్**

**నల్గొండ, రంగారెడ్డి జిల్లాల సస్య సస్య శ్యామలానికి డిండి ఎత్తి పోతల ప్రాజెక్టునే కొనసాగించాలి**

**రాచకొండ అధ్యయన మరియు రచయితల వేదిక అధ్యక్షులు బద్దులకృష్ణ కుమార్ యాదవ్**



వార్త మిర్రర్, సంస్థాన్ నారాయపురం రాచకొండ ప్రాంత ప్రజల దహార్తిని తీర్చే డిండి ఎత్తిపోతల పథకం ఆపవద్దని రాచకొండ అధ్యయన మరియు రచయితల వేదిక అధ్యక్షులు బద్దులకృష్ణ కుమార్ యాదవ్ ఒక పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకం పక్కన పెట్టే క్రమంలో నక్కల గండి ఎత్తిపోతల పథకాన్ని తెరమీదకు తెచ్చిందని, డిండి ఎత్తిపోతల పథకంలో వేలాది ఎకరాల భూమి మునిగిపో తుందని నక్కల గండితో తక్కువ భూమిని కోల్పోతుందని నిర్వాసితులకు ఇచ్చే నష్ట పరిహారం తక్కువ ఉంటుందని సాకు చూపిస్తూ డిండి సువర్ణ కూడా ఎత్తిపోతల పథకాలకు తిలోదాకాలు ఇచ్చే అవకాశం అనుమానాలు కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. నక్కలగండి ఎత్తిపోతల పథకం ద్వారా మహబూబ్నగర్ ప్రాంతానికి ఎక్కువగా నీళ్లు తరలించే అవకాశం ఉన్నదని కానీ డిండి ఎత్తిపోతల పథకంతో నల్లగొండ రంగారెడ్డి జిల్లాలో లక్షలాది ఎకరాలకు లబ్ధి చెందే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నక్కల గండి, డిండి ఎత్తిపోతల పథకాలను వేరేవేరుగా వేసుకుంటే డిండి ఎత్తిపోతల పథకం మూలంగా లక్షలాది ఎకరాలకు సాగునీరు తాగునీరు అందించే అవకాశం తో పాటు మునుగోడు, చౌటుప్పల్ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఫ్లోరిన్ భూతాన్ని తరలించడంతోపాటు రాచకొండ ప్రాంతంలో ఎత్తిపోతల పథకం ద్వారా పెద్దపెద్ద చెరువులో నింపితే ఆ ప్రాంతం టూరిజంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని స్థానిక మేధావులు రైతులు పర్యాటకులు మత్స్యకారులు అభిప్రాయపడుతున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు 90 వేల కోట్లు కేటాయించి ఆ ప్రాజెక్టును పూర్తి చేసింది కానీ 900 కోట్లు రూపాయలు డిండి ఎత్తిపోతల పథకానికి కేటాయించలేక పోయింది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కూడా ఈ చిన్న మొత్తంలో కేటాయించి పూర్తి చేయవలసిన అవసరం ఎంతో ఉన్నది. కానీ నేటి ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు కావలసిన అనుమతులు పొందడంలోనూ అదే విధంగా ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం చెల్లించకుండారాచకొండ ప్రాంత ప్రజలు ఆలస్యం చేస్తూ ఈ ప్రాజెక్టుని పథకాన్ని నీరు కార్చే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. డిండి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే తమ ప్రాంతం వ్యవసాయకంగా అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా ఫ్లోరిన్ రాక్షసి కోరలలో చిక్కుకున్న ఈ ప్రాంతానికి త్రాగునీరు వస్తే ఈ ప్రాంతం ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా మారబోతుందని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న సమయంలో డిండి ప్రాజెక్టుపై గత ప్రభుత్వం నుండి ఈ ప్రభుత్వము వరకు నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు. ఇటీవల డిండి ఎత్తిపోతల పథకంపై కుట్ర జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలు అనుకుంటున్నారు. ఇటీవల ప్రభుత్వంలోని కొంతమంది బడా నాయకులు నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ ప్రాంతాల రైతులను ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో తమ భూములు పోతున్నాయని తమకు న్యాయం జరగలేదని ఒకవైపు రైతుల ఆందోళనతో ఇంకొక వైపు ఆ ప్రాంతాలలో సెమినార్లు సభలు నిర్వహిస్తూ ఈ పథకాన్ని నీరుగారిచే ప్రయత్నం చేస్తున్నారని గతంలో గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన నక్కల గండిరిజర్వాయర్ నే పరిగణలోకి తీసుకోవాలని ఆందోళన చేస్తున్నటువంటి ఈ ప్రాంత ప్రజలు శివన్న గూడెం ప్రాజెక్టు రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు ఆగిపోతాయని ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. డిండి ప్రాజెక్టు పూర్తయితే అక్కడి నుండి శివన్న గూడెం ప్రాజెక్టుకు అక్కడనుండి రాచకొండ ఎత్తిపోతల పథకం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాలైన సమస్త నారాయణపూర్ మండలం చౌటుప్పల్ మండలం మునుగోడు మండలం మర్రిగూడ మండలం తో పాటు ఈ పథకం ద్వారా రంగారెడ్డిలోని ఇబ్రహీంపట్నం మహేశ్వరం నియోజవర్గం లలో రెండు లక్షల ఎకరాల భూమితో పాటు ఆ షప్రాంతానికి తాగునీరు అందే అవకాశం ఉంది. స్థూలంగా శివన్న గూడెం, రాచకొండ ఎత్తిపోతల పథకం కింద పది నుండి 12 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా మునుగోడు, మర్రిగూడెం, నారాయణపురం, చౌటుప్ప ల్ ప్రాంతాలలో క్లోరైడ్ శాతాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. రాచకొండ చుట్టూ 30 కిలోమీటర్ల పరిధిలో అనేకమైన నిస్సారమైన భూములు ఫ్లోరిన్తో సున్నం రాళ్లతో వ్యవసాయానిక పనికిరాకుండా పోతున్నాయి. అదేవిధంగా చౌటుప్పల్ ప్రాంతంలో వివిధ పరిశ్రమల మూలంగా భూగర్భ జలం కలుషితమైపోతుంది.

## 13వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి నేను సిద్ధం

## తూర్పునూరి శోభ నరసింహ గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 20

చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో ఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం నాపై నమ్మకం ఉంచి ఆశీర్వదిస్తే.. వార్డు ప్రజల ఆశీర్వాదంతో కచ్చితంగా గెలిచి తీరుతానని తూర్పునూరి శోభ నరసింహ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ తోనే మున్సిపాలిటీలు, గ్రామాల ప్రగతి సాధ్యమవుతుందని, మౌలిక సదుపాయాలతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే బి ఆరచవతీతీచస్ పార్టీ బలపరిచిన చౌటుప్పల్ మున్సిపాలిటీ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపాలిటీ ప్రజలను కోరారు. రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలతో పాటు మున్సిపాలిటీలు పట్టుకొమ్మలని అలాంటి వాటిని బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం తోనే అభివృద్ధి చెందుతాయని అన్నారు. మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కృషితో నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు మున్సిపా లిటీలోని ప్రతి వార్డు అభివృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. కచ్చితంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ గద్దపై బి ఆరచవతీతీచస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధిష్టానం ఆశీర్వదించి 13వ వార్డులో అవకాశం ఇస్తే ప్రజల ఆశీర్వాదంతో విజయకేతనం ఎగరేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## మంత్రి వర్యులు మా బాధలు ఆలకించండి

## 9500/- వందల వేతనాలతో మా కుటుంబాలు ఎలా బ్రతకాలి

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి మల్లేశం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 20

గత ప్రభుత్వం హయాములో 2011 జనాభా ప్రాతిపాదికన 500 వందల జనాభాకు ఒకరు మల్టీ పర్పస్ వర్కర్ ఈ వర్కర్ అన్ని పనులు చేయాలని 2019 అక్టోబర్ 14 న జారీ చేసిన జీవో నెంబర్ 51 నీ జారీ చేసింది కానీ ఈ జీవో వలన గ్రామ పంచాయతీ కార్మికుల మెడకు గుదిబండగా మారింది. ఈ జీవోను సవరించి పాత పద్ధతిలోనే కేటగిరీలను కొనసాగించాలని ఎన్నో సార్లు ఆ గత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా మా బాధలను పట్టించుకోలేక నియంత పోకడలో ప్రభుత్వం, గత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పట్టించుకోకుండా చివరికి ఎన్నికలలోకి వెళ్లింది. మేమంతా నిత్యం ప్రతి రోజూ ఉదయం వేళ విధులకు హాజరు అయి గ్రామీణ ప్రాంత ప్రజలకు, ప్రభుత్వ పథకాలలో సేవలందిస్తునాము. కావున ప్రత్యేక కీలక పాత్ర పోషిస్తున్న ఈ గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది కి ఉద్యోగ భద్రత కల్పించాలని, అనుభవం, పదవ తరగతి పాసు అయి అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని ఈ,ఎస్, ఐ, పి,ఎఫ్, ఎన్నికలలో ఇచ్చిన హామీల మ్యాన్ పేస్టు అమలు చేయాలి , మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 51 నీ సవరించాలి , 9500/ వందల వేతనాలతో మా కుటుంబ పోషణ భారంగా ఉంది కావున ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోలైన కనీసవేతనాలు అమలు చేయాలి. కేటగిరీల వారిగా వేతనాలు సవరించాలి. రాష్ట్ర ముఖ్య మంత్రి 2024 నవంబర్ లో ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది కి ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వారి బ్యాంక్ ఖాతాలో ప్రతి నెల ఒకటో తేదీన జమ చేస్తామని చెప్పి నేటికి సంవత్సరం గడిసింది. కావున అయ్యా మేమంతా గ్రామ పంచాయతీ లో పని చేసే ఈ కార్మికులు అత్యధికంగా పేద దళిత బడుగు బలహీన వర్గాల కు చెందిన వారము కావున గత ప్రభుత్వమైన మమ్మల్ని మా సేవలను గుర్తించలేదు కావున మీరైనా గౌరవ ఉప ముఖ్యమంత్రి తమరు మా సాధక బాధలను, మాకిచ్చే 9500 వందల వేతనాలపై రాష్ట్ర మంత్రి వర్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇచ్చే జీవో జారీ చేసి వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి మల్లేశం ఒక ప్రకటన లో కోరారు.



## దాచేపల్లి వారి ఇష్టబంతి కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల లింగస్వామి, దేశిడి నరేందర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన దాచేపల్లి పాండయ్య గుప్త ధర్మపత్ని కీ,శే దాచేపల్లి భారతమ్మ ఇష్టబంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఈ కార్యక్రమం వారి కుమారులు దాచేపల్లి వెంకటేశ్వర్లు గుప్త , ఉమా శంకర్ గుప్త, రమేష్ గుప్తా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి, కోన్ రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, మురారి శెట్టి వెంకటేష్, గుత్త శేఖర్ రెడ్డి, వార్డ్ మెంబర్ సూరపెల్లి వెంకటేష్, వంగరి రఘు, పున్నం యాదగిరి, పెద్ద గోని రమేష్ గౌడ్, రాచకొండ రమేష్ బాబు, పెద్దగోని చంద్ర య్య,సాదక్ ఖురేషియా తదితరులు పాల్గొన్నారు



## కాప్రా డివిజన్ అభివృద్ధికి నాలుగు కోట్ల రూపాయల నిధులు

## కాప్రా డివిజన్?లో పర్యటించిన జోనల్ కమిషనర్

కాప్రా, వార్త మిర్రర్, జనవరి 20:కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీలను జోనల్ కమిషనర్ రాధిక గుప్తా మంగళవారం పర్యటించారు. డివిజన్లో అభివృద్ధి పనులకు గాను నాలుగు కోట్ల రూపాయల నిధుల ఆవశ్యకత ఉందని స్థానిక కార్పొరేటర్ స్వర్ణ శివమణి జోనల్ కమిషనర్ రాధిక గుప్తా దృష్టికి తీసుకువచ్చారు.డివిజన్ పరిధిలోని హస్తినాపురి,వల్లువర్ నగర్, వినాయక నగర్, గాంధీనగర్ కాలనీల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వివరించి, మొత్తం రూ. 4.15 కోట్ల నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు.హస్తినాపురి,వల్లువర్ నగర్ స్టార్మ్ వాటర్ బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ 1.80 కోట్లువినాయక నగర్ స్టార్మ్ వాటర్ బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ 1.80 కోట్లుగాంధీనగర్ అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 55 లక్షల ఆవశ్యకత ఉందన్నారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.వారం రోజుల్లో రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.